5వ పాఠం **అక్టోబరు 24-30**

ప్రత్యక్షపరచబడుట మరియు దైవావేశము

సబ్బాతు మధ్యాహ్నము అక్టోబరు 24

ఈ వారమునకు చదువ వలసిన వచనములు : హెబ్రీ 1:1,2; 2తిమోతి 3:15-17; 2పేతురు 1:18-21; నిర్గమ 17:14; ప్రకటన 1:19; యెహెజ్కేలు 4:1-8.

కంఠతవచనం : "యేసు క్రీస్తు తన దాసులకు కనుపరచుటకు దేవుడాయనకు అనుగ్రహించిన ప్రత్యక్షత. ఈ సంగతులు త్వరలో సంభవింపనైయున్నవి. ఆయన తన దూత ద్వారా వర్తమానము పంపి తన దాసుడైన యోహానుకు వాటిని సూచించెను. అతడు దేవుని వాక్యమును గూర్చియు యేసుక్రీస్తు సాక్ష్యమును గూర్చియు తాను చూచినంత మట్టుకు సాక్ష్యమునిచ్చెను" (ప్రకటన 1:1,2).

యేసు యొక్క 12 మంది శిష్యులలో అపొస్తలుడైన యోహాను పలుకుబడి కలిగిన అంతరంగిక సభ్యుడుగాఉన్నాడు (లూకా 8:51; మత్తయి 17:1; మత్తయి 26:36,37). క్రీస్తు ఆరోహణమైన తరువాత యోహాను తన సేవను యెరూషలేములో కొనసాగించెను. అయితే ఆ పట్టణము శత్రువుల చేతిలో కూలిపోయినప్పుడు (క్రీ.శ. 70) యోహాను ఎఫెసీ పట్టణమునకు వెళ్ళి పోయి అక్కడ చిన్న ఆసియాలో ఉన్న రోమా ప్రాంతములో క్రైస్తవ సంఘముల పర్యవేక్షణము చేస్తున్నారు. క్రైస్తవులు రోమా చక్రవర్తి డీమిషియా క్రింద చిత్రహింసలకు గురయినపుడు అపొస్తలుడైన యోహాను ఎజియను సముద్రములోని పత్మాసు ద్వీపమునకు బహిష్కరింపబడెను.

పత్మాసు ద్వీపములో జీవించుచుండగా చిన్న ఆసియాలో ఉన్న ఏడు క్రైస్తవ సంఘములకు మరియు యుగయుగాలలో ఉన్న క్రైస్తవులందరికి సంబంధించిన ప్రత్యేక ప్రవచన వర్తమానములను యోహాను స్వీకరించెను (ప్రకటన 1:1-3; 9-11) ప్రవచన వర్తమానము అనుగ్రహింపబడినపుడు ఆ వర్తమానములో యోహాను ఒక భాగముగా ఉన్నాడు. దూతకు, యోహానుకు, ఆ వర్తమానమును చదువు వారికి విను వారికి ఆ వర్తమానమును ఇచ్చెను. "ప్రత్యక్షపరచడము - దైవావేశము" అనే విధానములో దేవుడు సంభాషించుటకు ప్రవక్తలను ఉపయోగించి మానవులకు తన వర్తమానమును అందించేవాడు.

ఈ వారం పాఠములో ప్రత్యేకించి అనేక రీతులలో ప్రత్యక్ష పరచబడి దైవావేశము విధానములో ప్రత్యేకముగా నోటి మాటగాను, వ్రాత రూపములోను అభినయించి అనేక విధాలుగా దైవ సందేశమును మానవులకు తెలియపరచడమును గూర్చి చదువుకుంటాడు.

- అక్టోబరు 31, సబ్బాతు దినమున ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతుబడి పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం అక్టోబరు 25

సాధారణ మరియు ప్రత్యేకముగా ప్రత్యక్షపరచబడుట

హెబ్రీ 1:1,2 చదువుడి. మనతో మాట్లాడుటకు దేవుడెందుకు ఆసక్తి కలిగియున్నాడు? యేసు ద్వారా, ప్రవక్తల ద్వారా ఆయన ఏమి చెప్పుచున్నాడు?

విశ్వమునంతటిని సృష్టించిన సృష్టికర్త మనకు ఏమి చెప్పదలచుకొనెను. మనతో ఆయన ఎందుకు సంభాషించవలసి వచ్చెను. మనము మరణమును, వేదనలను, శ్రమలను పాపలోకములో ఎదుర్కొనుచున్న మానవులము కాబట్టి సృష్టికర్త మనతో కొన్ని విషయాలు మాట్లాడుచుండెను. మనము ఇక్కడ ఎందుకున్నామో తెలియజేయాలని ఆయన ఉద్దేశము. ఎందుకు అన్ని విషయాలు చెడ్డగా ఉన్నవి. ఇన్ని విషయాలు చెడుగా ఉన్నను ఎందువలన మన యెడల ఆయనకున్న ప్రేమయందు నిరీక్షణ కలిగియున్నాము?

ప్రకృతి లోకములో దేవుడు సాధారణంగా ప్రత్యక్ష పరచిన విషయాలు ఆయన అనంతమైన శక్తి, సంరక్షించే ప్రేమను గూర్చి చాలా గొప్పగా మాట్లాడుచున్నవి. రాజైన దావీదు ఈ విధముగా తన ఆశ్చర్యమును ప్రకటించెను. "ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి. అంతరిక్షము ఆయన చేతి పనిని ప్రచుర పరచుచున్నది" (కీర్తన 19:1) అపొస్తలుడైన పౌలు కూడా "ఆయన అదృశ్య లక్షణములు అనగా ఆయన నిత్యశక్తియు, దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుట వలన తేటపడుచున్నవి గనుక వారు నిరుత్తరులైయున్నారు" (రోమా 1:20లో చెప్పెను).

ఈ లోకములో ఆశ్చర్యకరముగా అనేక విషయాలు వాటంతట అవే స్వస్థత పొందుట వలన దేవుని యొక్క పునరుద్ధరణ శక్తిని అవి ప్రతిబింబిస్తున్నవి. దేవుని యొక్క స్వస్థపర్చే శక్తి ప్రకృతి అంతటిలో కనిపిస్తుంది. ఒక చెట్టును నరికిన యెడల ఒక మానవుడు గాయపడినచో లేక ఎముక విరిగినచో దానిని బాగుచేయుట అనే ప్రక్రియలో ఆరంభమై గాయమునకు స్వస్థత కలిగించగల సామర్థ్యము గాయము ఏర్పడిన వెంటనే సిద్ధముగా ఉంటుంది. ప్రకృతిలో ఒక ప్రాణికి ఏదైనా భాగానికి గాయము ఏర్పడిన యెడల ఆ ప్రాణిలో ఇమిడియున్న యావత్ శక్తిని దాని పూర్వస్థితికి తెచ్చుటకు వెచ్చించును" –ఎలెన్ జి వైట్ విద్య, పుట 113.

సుందరమైన ప్రకృతి ప్రపంచము దేవుని యొక్క శక్తిని ప్రేమను బయలుపర్చుటే కాకుండా చెడు యొక్క ఉనికిని కూడా ప్రదర్శించును (ఆది. 14–19; మత్తయి 13:24–30) ఈ అస్పష్టమైన వర్తమానమును క్రమమైన పద్ధతిలో గ్రహించాలనుకుంటే, ఆది దేవుని చేత ప్రత్యక్ష పర్చబడిన వెలుగువలననే సాధ్యమగును. అనగా దేవుని వాక్యముగా అవతరించిన యేసుక్రీస్తు ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చెడి వ్రాత రూపములో ఉన్న బైబిలు ద్వారా అర్థమవుతుంది (యోహాను 5:39).

అన్ని యుగాలలో ఉన్న మానవులకు ఆత్మావేశము వలన ఇవ్వబడిన దేవుని వర్తమానాలే, పరిశుద్ధ లేఖనాలు. ఇవి లోకము యొక్క సృష్టిని, దుఃఖకరమైన పతనముగురించి, దేవుని ప్రణాళికను గురించి చివరిగా భూమి తన పూర్వస్థితికి

చేర్చబడుటను గూర్చి వివరిస్తున్నవి. బైబిలు వివరణలు సంక్షిప్తముగాను, ప్రత్యేకించబడినవిగాను ఉన్నా ఆ విషయాన్ని దేవుడు మనలో మాట్లాడినవి గనుక అవి నమ్మతగినవి. (2తిమోతి 3:16; 2పేతురు 1:19-21 చదువుడి).

సృష్టికర్త యొక్క యదార్థమైన శక్తి, ప్రేమను ప్రకృతి నిజముగానే పైకెత్తి చూపుచున్నను వ్రాత రూపములో దేవుని వాక్యము అవసరము. ప్రకృతి తనంతట తాను ఏమి చేయలేదని వాక్యము చెపుతుంది?

సోమవారం — అక్టోబరు 26

దైవా వేశము యొక్క పద్ధతి

ఎన్నో యుగాల నుండి బైబిలు మాత్రమే కాదు. అనేక పుస్తకాలు రచనలు వచ్చియున్నవి. అయితే అన్నిటిలోను బైబిలు దేవుని వాక్యమని భావించుచున్నాము. ఇతర గ్రంథాల నుండి బైబిలును ఏది వేరుచేయుచున్నది?

2తిమోతి 3:15-17; యాకోబు 1:17 చదువుడి. ఈ వాక్యములనుండి మనము తీసుకొనవలసిన ప్రాముఖ్యమైన వర్తమానము ఏమిటి?

2తిమోతి 3:16ను ఎంత మంచిగా తర్జుమా చేసారు అనే చర్చ జరుగుచున్నది. అయితే అన్ని బైబిలు తర్జుమాలు ఒకే రీతిగా ఈ వాక్యమును తర్జుమా చేస్తూ బైబిలంతయు దేవుని యొద్ద నుండి పుట్టినదనే భావమును నొక్కి చెప్పారు (2పేతురు 1:20,21).

ఒక బైబిలు వ్యాఖ్యాత ఆ విషయమును గూర్చి వివరిస్తూ “పౌలు యొక్క ఉద్దేశము ప్రకారము ప్రతి లేఖన భాగము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నవని అనుటకు బదులు లేఖనము మొత్తముగా పరిశుద్ధ లేఖనములంతయు తప్పు దిద్దుటకు ఉన్నట్లు ఆయన బోధించెను” జి డబ్ల్యు వైట్-3, ది పాస్టరల్ ఎపిస్టల్స్, ఎకామెంటరీ ఆన్ ది గ్రీన్ ట్రిక్సు (గాండు రాపిడ్స్ ఎమ్ఐ, ఎర్డమాన్స్ 1992) పుట 445.

బైబిలు ద్వారా ఆరంభమైన దైవావేశము యొక్క పద్ధతిని మనము ఏవిధముగా అర్థము చేసుకొనవలెను? ప్రవచించే దైవావేశమును పరిశుద్ధాత్మ యదార్థమైన ప్రవక్తలకు సహాయము చేయుట ద్వారా నమ్మదగిన వర్తమానాలు అందించబడినవి. ఆ సహాయము వర్తమానమును స్వీకరించే పద్ధతికే కాకుండా దానిని ఇతరులకు స్పష్టముగా స్వీకరించేలాగున అందించే విషయములో కూడా ఉన్నది.

దేవుని యొక్క వర్తమానములు, దర్శనములు మరియు కలల రూపములో ఇవ్వబడినవి. (సంఖ్యా 12:6; యెషయా 6:1,8) దేవుడు కొన్నిసార్లు కన్నులారా చూచిన దానిని కూడా ఉపయోగించెను (1యోహాను 1:1-3).

ఆత్మ ప్రేరేపిత చారిత్రాత్మక పరిశోధన (లూకా 1:1-3) మనసు మీద దైవికమైన అభిప్రాయములను ఉంచుట (2పేతురు 1:1-21) ఏ పద్ధతి ద్వారా దైవావేశము కలిగినను పరిశుద్ధాత్మ సహాయము ద్వారా ప్రవక్తలు బైబిలు రచయితలకు వ్యక్తిగతము కన్నా ఏ విషయము ద్వారా వర్తమానము ఉన్నదనే పద్ధతి ద్వారా సత్యము పంచబడినది. అనగా దేవుని యొక్క

వర్తమానాలను మనకు ఇష్టము వచ్చినట్టు అక్రమముగా దిద్దకూడదు. ఎవరికైతే ఆ వర్తమానము అందించబడెనో వారి ఇష్టానుసారముగా చివరకు వారి సొంత మాటలు వాడినను వర్తమానమును మాత్రము మార్చకూడదు.

ప్రవచనమునకు సంబంధించిన వర్తమానాలను అది ఎవరికి ప్రథమముగా అందించారో వారికి నోటి మాట ద్వారా అందించవచ్చు (2పేతురు 1:19-21) వ్రాతరూపములోను, అభినయము ద్వారా అందివచ్చు (యోహాను 20:30,31; యెహెజ్కేలు 4:1-8).

బైబిలు ఏవిధముగా ప్రేరేపింపబడినదో అనే విషయములో ఇంకా అనేక ప్రశ్నలున్నప్పటికి సాధారణముగా అది ఏవిధంగా వ్రాయబడెనో మనకు పూర్తిగా అర్ధము కాకున్నను బైబిలు దైవావేశము వలన కలిగినదని మనమెందుకు నమ్మాలి?

మంగళవారం **అక్టోబరు 27**

మౌఖిక లేక నోటి మాట ద్వారా అందించబడిన వర్తమానాలు

2పేతురు 1:18-21 చదువుడి. మౌఖిక లేక నోటి మాట ద్వారా దేవుని యొక్క ప్రవక్తలు అనుగ్రహించిన వర్తమానాలు వ్రాతరూపములో ఇవ్వబడిన వర్తమానముల వలె ఇవి కూడా దైవావేశము వలన ఇవ్వబడినవే అనియు అవి కూడా నమ్మదగినవే అనుటకు హామీ ఏమిటి?

ఆదామవ్వలు పాపములో పడిపోకముందు దేవుడు వారితో మాట్లాడెను. (ఆది 2:16,17) పాపములో పడిన తరువాత కూడా దేవుడు వారితో మాట్లాడెను (ఆది 3:9-19) ఈ రెండు సందర్భాలలో కూడా దేవుని మాటలను వారు చాలా స్పష్టముగా గ్రహించిరి. సీనాయి యొద్ద కూడా ఆయన స్వరమును స్పష్టమైన రీతిలో వినిపించెను (నిర్గమ 20:1-20) అదే రీతిగా యేసు యొక్క బాప్తిస్మము సమయములోను, ఆయన రూపాంతరము చెంది ఆరోహణమైనపుడు కూడా ఆయన స్వరము వినిపించెను (మత్తయి 3:17; మత్తయి 17:5) ఇతర మనుష్యులు మనతో మాట్లాడినపుడు దానిని వక్ర బాష్యం చెప్పవచ్చును లేక తప్పుగా వివరించవచ్చును. అయితే ఇక్కడ ఖచ్చితముగా ఎవరైనా ఒకరితో దేవుడు మాట్లాడినపుడు ఆ విషయాలను మోసపూరితముగా ప్రచారము చేసే అవకాశములేదు.

దేవుడు మోషేతో మాట్లాడి ఈవిధముగా చెప్పెనని బైబిలు ధృవీకరిస్తుంది. “నేనే యెహోవాను” (నిర్గమ 6:2). అనేక మంది బైబిలు గ్రంథకర్తలతో దేవుడు మాట్లాడినపుడు ఆయన స్వరమును మేము విన్నామని సాక్ష్యమిచ్చారు. యెషయా విషయములో అదే సంభవించినది. (యెషయా 8:1,11; యిర్మియా 1:4,9,11) (యెహెజ్కేలు 3:16; యెహెజ్కేలు 6:1) ఇక్కడ పేర్కొనబడిన విషయాలను గూర్చి గాని లేక ప్రవక్తల యొక్క నిజాయితీని మరియు బైబిలు దానంతట దాని మీద చూపించే విశ్వసనీయతను గూర్చి ఎవరు ప్రశ్నించే ప్రయత్నము చేయనవసరములేదు. ఈ నిదర్శనములు చాలు.

దేవుడు ప్రవక్తలతో అర్ధమయ్యే మానవ భాషలో మాట్లాడిన ప్రవక్తలు కూడా వారికి చెందిన సభ్యులతో వారి భాషలో మాట్లాడేవారు. ఉదాహరణకు నోవహు యదార్ధమైన

దేవుని ప్రవక్త. అతడు ఎంతో విశ్వాసముతో "నీతిని ప్రకటించెను" (2పేతురు 2:5). నోవహు బైబిలులో ఏ కొంచెము భాగమునైనను వ్రాయలేదు. అయినప్పటికి దేవుని యొక్క వర్తమానమును ప్రజలకు నోటి మాటగా అందించెను. అతను అందించిన నోటి మాట వర్తమానము కూడా ప్రవక్తలు అధికారికముగా వ్రాసిన వర్తమానము వంటిదే.

ఇంకా అనేకమంది ఇతర ప్రవక్తలు నాతాను, ఏలియా, ఎలీషా మరియు బాప్తిస్మమిచ్చే యోహాను వంటివారు బైబిలులో ఏ భాగమును వ్రాయలేదు గాని నోటి మాటగా దేవుని వర్తమానములను ప్రకటించెను.

స్వయముగా యేసు క్రీస్తు విషయమేమిటి? ఆయన భూమి మీద పరిచర్య చేసినపుడు సువార్త ఏమి చెప్పుచున్నదంటే యేసు ఒంటి నేల మీద వ్రేలితో ఏమో వ్రాసెను (యోహాను 8:6) దానికి మించి యేసు వ్రాసినట్లు దాఖలాలు లేవు. ఆయన నోటి మాట ద్వారా అధికారముతో బోధించెను (మత్తయి 7:29) ఆయన మాటలు విన్నవారు సాక్ష్యమిచ్చిరి. యేసు నోటి మాట ద్వారా ప్రజలకందించెను. అవి బైబిలులో ఉన్న పుస్తకాలలో వర్తమానాలకు ఏమాత్రం తక్కువ కాదు. యోహాను 7:40,46.

బైబిలులో దేవుని ప్రవక్తలుండుట గొప్ప విషయము. వారి వర్తమానములను వ్రాయని ప్రవక్తల యొక్క వర్తమానాలు కూడా ఎందుకు అధికారము కలిగినవైయున్నవి?

బుధవారం **అక్టోబరు 28**

వ్రాత రూపములో ఇవ్వబడిన వర్తమానము

కొన్ని పేరుగాంచిన ఉపన్యాసములు ప్రజల యొక్క జీవితముపై ప్రభావము చూపుటయే గాక చరిత్ర యొక్క గమనమునే మార్చి వేసినవి. ఆ ఉపన్యాసాలను గనుక నమోదు చేసియుంచకపోతే అవి క్షీణించి పోయెడివి. కాలము గతించేకొలది ఆ ఉపన్యాసాలు మార్పు చెందియుండెడివి. ఆవిధముగా ఏదైనా విషయము నోటి మాట ద్వారా భద్రపర్చాలనుకంటే దానిని లిఖిత రూపములో భద్రపర్చినచో శాశ్వత కాలము నిలిచియుండే వెసులుబాటును సంతరించుకొనుటే గాక కాలము గడిచే కొలది దానిని ఉపయోగించుకొనే అవకాశం కూడా ఉంటుంది.

ఐగుప్తును ఇశ్రాయేలీయులు విడిచి పెట్టిన కొద్ది కాలానికే అమాలేకీయులను ఓడించినపుడు మోషేతో దేవుడిట్లు చెప్పెను. "జ్ఞాపకార్థముగా గ్రంథములో దీన్ని వ్రాసి వినిపించుము" (నిర్గమ 17:14) మోషే బైబిలులోని మొదటి 5 పుస్తకాలకు, మరియు కీర్తన 90, యోబు గ్రంథములకు గ్రంథకర్తగా ఆరంభించెను. పరిశుద్ధాత్మ అధికారికముగా బైబిలును వ్రాసిన ప్రవక్తలకు మార్గ నిర్దేశము చేసెను. బైబిలులో మొత్తము 66 పుస్తకాలున్నవి.

నిర్గమ 17:14; యోహాను 20:30,31; 1కొరింథి 10:11; ప్రకటన 1:19 చదువుడి. దేవుడు వర్తమానాలను అనుగ్రహించి వాటిని వ్రాయుమని వారికివ్వడములో ఉన్న కారణములేమిటి?

బైబిలులోని అనేక పుస్తకాలు వాటి గ్రంథకర్తల యొక్క సాహిత్య సంబంధమైన శైలిని వారి యొక్క ప్రతిభను అనుసరించి వ్రాసిరి. వచ్చే వారం పాఠములో చదువుకొనబోయే

అంశాలను బట్టి చూస్తే వ్యక్తిగత భాషా శైలి, ప్రవక్తల వ్యక్తిగత విషయాలు ఏవియు వర్తమానములలోని అంశములను తీసివేయలేకపోయెను. దైవావేశమునకు కొలతలేమి లేవు. బైబిలులో ఉన్న కొన్ని అంశములు నేడు మన జీవితాలకు, విశ్వాసమునకు వర్తించేవిధముగా స్పష్టముగాను, సందర్భసహితముగాను ఉన్నవి. మరికొన్ని భాగములైతే పైన పేర్కొనట్లు లేక పోవచ్చు. అయితే ఇక్కడ బైబిలులో కొన్ని భాగాలు ఎక్కువ దైవావేశము వలన వ్రాయబడినవి. మిగిలిన భాగములు తక్కువ దైవావేశముతో వ్రాయబడినవి అనే తేడాలు మాత్రము ఏమీ లేవనెడిది సత్యము. బైబిలంతయు దైవావేశము వలన వ్రాయబడినదే.

కొన్ని సమయాలలో బైబిలు గ్రంథకర్తలు ముందుగానే దైవావేశము వలన కలిగిన వర్తమానములను ఎవరికి ఉద్దేశించబడినవో వారికి నోటి మాట ద్వారా వారే స్వయముగా, లేక వారికి నమ్మకమైన వారి ద్వారా అందించేవారు. ఆ తరువాత వర్తమానములను నమోదు చేసెడివారు. ద్వితీయోపదేశ కాండములో మోషే యొక్క చివరి ఉపన్యాసములను, ఆయన మరణమునకు ముందు నమోదు చేసి ఇశ్రాయేలీయులకు అందించెను. యేసు చేసిన అనేక ప్రసంగాలను, బోధలను ఆయన పరిచర్యను 4 సువార్తలలో నమోదు చేయబడెను.

అయితే ప్రవక్తలు దైవావేశము వలన కలగని సమాచారమును ఆధారముగా ఉదహరించి వ్రాసిన సందర్భాలు కూడా బైబిలులో ఉన్నవి. (అపొ.కా. 17:28; 1కొరింథి 15:33; తీతు 1:12) సాతాను యొక్క మాటలు కూడా వ్రాయబడెను. (ఆది 3:1-5; మత్తయి 4:1-11). ప్రవక్తలు ఇతరుల భావావేశాలను కోరికలను నమోదు చేసేటపుడు వారి స్పందనలను కూడా వ్రాసే వారని గుర్తు పెట్టుకోవాలి (దాని 8:27; ప్రకటన 22:8,9 చూడుడి) అంతేకాక అనేక మంచి ఉదాహరణలను అనుకరించి, కొన్ని చెడ్డ విషయాలను విడిచే విధంగా ప్రవక్తలు వ్రాసారు (1కొరింథి 10:1-11).

బైబిలు చదివేటప్పుడు కొన్ని విషయాలు ఉత్తమ భాషలో వ్రాయబడకపోయినా కాల పరీక్షకు నిలువబడగలిగే వర్తమానాలను అందించుచున్నది.

గురువారం **అక్టోబరు 29**

అభినయము (రూపకం) చిహ్నములు ఉపమానములు

బైబిలు రూపకాలంకారములు చిహ్నములు మొదలైన వాటితో నిండియున్నవి. ఉదాహరణకు పాతనిబంధనంతటిలో పితరులచే నిర్మితమైన బలిపీఠముల పై బలియార్పణ అర్పించే విధానము మోషేచే నిర్మించబడిన గుడారము, యెరూషలేములోని దేవాలయము. ఇవన్నియు క్రీస్తు సిలువ మీద పాపపరిహారార్ధ బలిగా అర్పించిన తన ప్రాణమును పరలోక సంబంధమగు యాజకత్వమునకు ఒక చిత్ర లిపిగా ప్రాతినిధ్యం వహించుచున్నవి (హెబ్రీ 8:1-6).

దానియేలు యొక్క ప్రవచనములలో సామ్రాజ్యములు మరియు ప్రపంచ అధికారము మొదలగు బ్రహ్మాండమైన ప్రతిమ యొక్క వివిధ భాగముల ద్వారా వాటి ప్రాతినిధ్యమును వివరించెను (దాని. 2:31-45) రకరకాల మృగములు మరియు కొమ్ములు దాని 7 మరియు 8) ఇద్దరు రాజులు (దానియేలు 11) ఉన్నారు. ప్రపంచ అధికారము విషయములో ఇట్లు

ప్రాతినిధ్యము వహించిన శక్తులను ప్రకటన గ్రంథములో కూడా చూపించబడెను. ఉదా. ప్రకటన 13 అధ్యాయములో ఆ రెండు మృగములు ప్రాతినిధ్యము వహించాయి.

యేసు తన బోధలలో తనను గూర్చే మాట్లాడెను. ఉదా: ఆయనే జీవాహారముగా (యోహాను 6:35; 41–58) లోకమునకు వెలుగైయున్నాము (యోహాను 8:12; యోహాను 9:5) నిజమైన ద్రాక్షావల్లిని (యోహాను 15:1–8) విత్తనములు విత్తువారి ఉపమానము (మత్తయి 13:1–9; 18–23) అనేకమైన ఇతర విషయాలను ఆయనే స్వయముగా (మత్తయి 13:24–52) యేసు తన రాజ్య స్వభావము దాని ఎదుగుదలను గూర్చి ఉదాహరించి చెప్పెను.

యెహెజ్కేలు 4:1–8 చదువుడి. దేవుడు నోటి మాట ద్వారా మాట్లాడుటయే గాక ఎందువలన కొన్ని ఆయన వర్తమానములను అభినయము ద్వారా వివరించెను?

యెహెజ్కేలు 4:1–8లో చాలా వినోదముగా అభినయ రూపములో వివరించుట కనిపిస్తుంది. ఇందులో దేవుడు ప్రవక్తను పిలిచి యెరూషలేము యొక్క అతి చిన్న నమూనా తయారు చేసి దాని ఎడమ ప్రక్కన 390 దినములు పరుండుము. అది ఇశ్రాయేలు గృహమును సూచిస్తుంది. తరువాత 40 దినాలు దాని కుడి ప్రక్కన పరుండుము. అది యూదా గృహమును సూచించుచున్నది. అది అందరికి కనిపించే మరొక ఉదాహరణ. దైవ నిర్ణయము ప్రకారమే హోషేయ వివాహము గోమెరుతో జరుగుట. ఇక్కడ వ్యభిచారి ఇశ్రాయేలీయుల దేవుని యెడల చూపించే అవిశ్వాసమును తెలియపర్చుచున్నది (హోషేయ 1:2–9).

అభినయ రూపములో తెలియపర్చిన యెహెజ్కేలు, హోషేయాల యొక్క అనుభవాలు నేడు గొప్ప ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. ఆ కాలములో కూడా అప్పటి ప్రజలకు ఆశ్చర్యమనిపించెను. ప్రవక్తల హెచ్చరికలను బాహాటముగా తిరస్కరించిన ప్రజలు (2దినవృ 36:15–21) దేవుని కృప ద్వారా ప్రజలను వారి నిజ స్థితికి నడిపించి వారిలో మారు మనస్సు కలుగునట్లు చేయుట. దానిని కూడా అభినయ రూపములోనే అనుగ్రహింపబడెను. ఇటువంటి అభినయ రూపములో వివరించబడిన వర్తమానాలను తీవ్రముగా తీసుకొని వాటి ప్రకారము జీవనశైలిని మార్చుకొని వెళ్ళుటకు అది ఒక చక్కటి అవకాశము.

మనము నేడు లవొదికయ సంఘము యొక్క స్థితిలో ఉన్నట్లు హెచ్చరికలు వచ్చుచుండగా ఎటువంటి అభినయము చేసి చూపించబడును? (ప్రకటన 3:14–18).

శుక్రవారం — అక్టోబరు 30

ప్రత్యక్ష పరచబడుట మరియు దైవావేశమును గూర్చి ఎలెన్ జి వైట్

సెవెంతు డే ఎడ్వంటిస్టు క్రైస్తవ సంఘ విశ్వాసులు ఎలెన్ జి వైట్, దైవికమైన దైవావేశమును పొందినదని నమ్ముచున్నారు. ఆమె యొక్క రచనలు, జీవితము, చేసిన సేవ ఇవన్నీ యదార్ధ ప్రవక్తకు ఉండవలసిన ప్రమాణములు, ఆమెలో ఉన్నవని నమ్ముచున్నారు. బైబిలు ప్రవక్తలు ఎటువంటి దైవావేశమును పొందియున్నారో అట్టి శ్రేణికి చెందిన దైవావేశమునే ఆమె పొందెను. అయితే ఆమె యొక్క రచనలు లేఖనములకు సమానమని ఆమె ఎప్పుడూ పరిగణించలేదు. దానికి విరుద్ధముగా వైట్ ఎల్లప్పుడు బైబిలునే ఉన్నతమైనదిగా పైకెత్తి చూపించెను. ప్రవచనమునకు సంబంధించిన విషయాలు ఆమెకు ఏవిధముగా

ప్రత్యక్షపరచబడినవో ఆమెకు కలిగిన దైవావేశము యొక్క విధానమును ఏవిధముగా ఆమె అర్థము చేసుకున్నదనే విషయమును మనము పరిశీలించాలి, అవునా?

మొదటగా ఎలెన్ జివైట్ ఎల్లపుడు బైబిలు అధికారికమైన, తప్పులెన్నడు ఉండని దేవునిచే ప్రత్యక్షపరచబడినదని ఎంచెను. బైబిలు దేవుని సత్యమును, పతనమైపోయిన మానవ జాతి యొక్క రక్షణ ప్రణాళికను బయలుపరచును. ఆవిధముగా చేయుటకు మనము నేర్చుకున్నట్లుగా దేవుడు ప్రవక్తలను ఉపయోగించుకొని తన వర్తమానాలను మనతో పంచుకొనుచున్నాడు.

రెండవదిగా ఎలెన్ వైట్ దైవావేశమును కలిగించే విధానమును, ఆమె గుర్తించుటయే గాక దానిలో దైవ మానవ మధ్య చర్యలు ఉన్నవని కూడా గుర్తించెను. దేవుడు తన వర్తమానాలను ప్రవక్తలకు తెలియపర్చాడు. తరువాత దైవికమైన వర్తమానమును ఆ ప్రవక్త సొంత మాటలతో దానికి సంబంధించిన ప్రజలకు అందచేసేవాడు. ఈ విషయములో వైట్ ఈ విధముగా చెప్పెను. "బైబిలులోని మాటలు దైవావేశము వలన కలిగినవి కాదు. అయితే బైబిలు వ్రాసిన మనుష్యులకు దైవావేశము కలిగినది. దైవావేశము మనుష్యుని యొక్క మాటలు లేక అతని భావ వ్యక్తీకరణ మీద లేదు గాని ఆ మానవుడే దైవావేశమునకు గురై పరిశుద్ధాత్మ యొక్క ప్రభావము క్రింద తలంపులను స్వీకరిస్తాడు. దైవికమైన మనస్సు మరియు మనుష్యుని పలుకులు దేవుని వాక్యమవుతుంది". ఎన్నిక చేయబడిన వర్తమానాలు పుస్తకము 1, పుట 21.

దర్శనములు మరియు ప్రవచనమునకు చెందిన కలల విషయములో వైట్ ఈ విధముగా అర్థము చేసుకొనెను. "దైవావేశము వలన ఏర్పడిన భావము; ఇందులో దైవికముగా ప్రత్యక్షపరచ్చబడిన విషయము, మానవ అనుభవము ఈ రెండింటి యొక్క కలయిక ఏర్పడును. బైబిలు దేవుడనుగ్రహించిన తన సత్యములను మానవ భాషలలో తెలియపర్చును. ఈ విధానములో దైవికమైన, మానవ ప్రమేయము ఈ రెండింటి యొక్క కలయిక ఉంటుంది" ఎన్నిక చేయబడిన వర్తమానములు పుస్తకము 1,పుట 25.

దేవుడు తన వర్తమానికుని మనస్సులో తన వర్తమానమును పెట్టి దానిని మానవుడు అర్థము చేసుకొనునట్లు చేయుటకు అనేక మార్గములను ఉపయోగించును. ఇట్టి విధానము ద్వారానే వైట్ ఆత్మావేశమును పొంది, బైబిలు గ్రంథకర్తల అనుభవములో భాగస్తురాలైనది.

మూడవదిగా వైట్ ఇట్లా వ్రాసినది: ఆమె వ్రాసిన వాటిలో అన్ని మానవ అనుభవాలు సంభాషణలు అన్నీ దైవావేశమువలన వ్రాసినవి కాదని చెప్పెను. కొన్ని సమయాలలో సాధారణ విషయాలు చెప్పవలసి వస్తే, సామాన్యమైన తలంపులే మనస్సులే ఉంటాయి. అట్టి తలంపులు, మాటలు, సమాచారము దేవుని వలన కలిగినవి కావు. ఎన్నిక చేయబడిన వర్తమానాలు, పుస్తకము 1, పుట 39. ఈ తేడాను చదువునపుడు ఉత్తరాలకు, ఉత్తర ప్రత్యుత్తరాలకు వర్తింపజేస్తాయి. ఇది ముఖ్యాంశమని గుర్తించాలి. ప్రత్యక్షపర్చబడుట దైవావేశముతో ఈ అంశాలను గూర్చి వైట్ అభిప్రాయాలు, అవగాహన తెలుసుకొనుట, రచనలను సలహాలను గ్రహించాలి

❋✶❋